# ANDHRA PRADESH – SSC EXAMINATIONS - MARCH – 2017

## IGNITE PHYSICS TARGET MODEL PAPER - 01

## GENERAL SCIENCE , Paper – I

(Physical Sciences)

**Time: 2 Hours 45 Min.** **Parts A and B** **Maximum Marks : 40**

**PART-A** **Max. Marks : 30**

**Section - I** 4 x 1 = 4 Marks

**1.** మీ మిత్రునికి/మిత్రురాలికి ముక్కిపోవడం అనే అంశం గురించి సరైన అవగాహన లేదు. తనకు ముక్కిపోవడం గురించి అవగాహన కల్పించుటకు ఏవైనా రెండు ప్రశ్నలను తయారుచేసి వ్రాయండి.

**2.** ఒక గిన్నె మరియు పళ్ళెం లో సమాన పరిమాణాలలో స్పిరిట్ పోయబడినది. దేనిలో ఉన్న స్పిరిట్ త్వరగా ఆవిరవుతుంది ఎందుకు ?

**3.** ఈ దిగువ ఇవ్వబడిన వాటిని అయానిక మరియు సమయోజనీయ అణువులుగా వర్గీకరించండి.

NaCl   $H_2O$   $CaCl_2$   $CH_4$

**4.** వజ్రాలు మెరవడం వెనుక గల కారణం ఏమిటి ? ఈ ప్రక్రియని మీరెలా అభినందిస్తారు ?

**Section - II** 5 x 2 = 10 Marks

**5.** భాష్పీభవనానికి మరియు మరగడానికి మధ్య భేదాలను వ్రాయండి.

**6.** ఎండమావులు ఏ విధంగా ఏర్పడతాయి ? వివరించండి.

**7.** $BeCl_2$ అణువు నందు రేఖీయ ఆకృతి ఎలా ఏర్పడుతుంది ? సంకరీకరణం భావన ద్వారా వివరించండి.

**8.** గోళాకార దర్పణాలు లేకపోతే మానవ జీవితం ఎలా ఉండేదో ఊహించి వ్రాయండి.

**9.** సమాజంలో ఒక అలవాటుగా మారిన ఆల్కహాల్ సేవనాన్ని మీరెలా ఖండిస్తారు.

**Section - III** 4 x 4 = 16 Marks

**10.** వక్రీభవన గుణకం n=1.5 గల గాజుతో ఒక కుంభాకార పుటాకార కేంద్రీకరణ కటకం తయారు చేయబడినది. దాని నాభ్యంతరం 24 సెం.మీ., దాని ఒక వక్రత వ్యాసార్థం మరొక వక్రత వ్యాసార్థానికి రెట్టింపు అయిన ఆ రెండు వక్రత వ్యాసార్థాలను కనుగొనండి.

(OR)

హ్రస్వదృష్టి గురించి మీరేమి అవగాహన చేసుకున్నారు . దానిని ఎలా సవరిస్తారు ? వివరించండి.

**11.** ఈ దిగువ పట్టికను పూర్తి చేయండి.

| మూలకం పేరు | ఎలక్ట్రాన్ విన్యాసం | సంయోజకత | వేలన్సీ ఎలక్ట్రాన్ల సంఖ్య | ఈ మూలకం పాల్గొనే బంధం అయానిక / సంయోజనీయ / రెండు రకాల బంధాలు |
|---|---|---|---|---|
| P | $1s^2\ 2s^2\ 2p^3$ | | | రెండు రకాల బంధాలు |
| Q | $1s^2\ 2s^2\ 2p^2$ | 4 | | |
| R | $1s^2\ 2s^1$ | | 1 | అయానిక బంధం |
| T | $1s^2\ 2s^2\ 2p^6\ 3s^2\ 3p^3$ | | | |

(OR)

A, B, C, D, E మూలకాల ఎలక్ట్రాన్ విన్యాసాలు ఈ దిగువన ఇవ్వబడినాయి.

A. $1s^2$   B. $1s^2\ 2s^2\ 2p^6\ 3s^2$   C. $1s^2\ 2s^2\ 2p^6\ 3s^2\ 3p^3$

D. $1s^2\ 2s^2\ 2p^6$   E. $1s^2\ 2s^2$

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(i) ఒకే పీరియడ్ లో గల మూలకాలను తెల్పండి ?

(ii) ఒకే గ్రూపులో గల మూలకాలను తెల్పండి ?

(iii) ఏవి జడ వాయు మూలకాలు ?

(iv) 'C 'మూలకం ఏ గ్రూపుకు చెందును ? ఏ పీరియడ్ కు చెందును ?

**12.** స్థిర ఉష్ణోగ్రత మరియు స్థిర పొడవు గల లోహపు తీగ యొక్క నిరోధం దాని మధ్యచ్ఛేద వైశాల్యానికి విలోమానుపాతంలో ఉంటుందని ఎలా నిరూపించగలవు ?

(OR)

కాపర్ సల్ఫేట్ అనునది స్ఫటిక జలం కలిగిన లవణానికి ఉదాహరణ అని నిరూపించుటకు చేయదగిన ఒక కృత్యాన్ని నిర్వహించు విధమును వివరించుము.

**13.** A.C. జనరేటర్ యొక్క పనివిధానాన్ని చూపే చక్కని పటాన్ని గీయండి. జనరేటర్ ను ఎందుకు ఉపయోగిస్తారు ?

(OR)

సల్ఫైడ్ ధాతువు ఏ పద్ధతిలో గాఢత చెందిస్తారు ? ఆ పద్ధతిని సూచించే ఒక చక్కని పటాన్ని గీయండి. భాగాలను గుర్తించండి.

ignitephysics.weebly.com

**PART-B** **Maximum Marks : 10**

**Section - IV** **20 x ½ = 10** Marks

**14.** స్థిర ఉష్ణోగ్రత వద్ద ఒక పదార్థం ద్రవ స్థితి నుండి వాయు స్థితి లోకి మార్పు చెందడాన్ని …….అంటారు. [ ]

(A) సాంద్రీకరణం (B) భాష్పీభవనం (C) మరగడం (D) ఉత్పతనం

**15.** ఒక పుటాకార దర్పణం యొక్క ధృవం నుండి 20 సెం.మీ. ల దూరంలో ఒక వస్తువు ఉంచబడినది. అయితే ప్రతిబింబం ఏర్పడే స్థానం ఏమిటి ? ( f = 10 cm) [ ]

(A) 'F' మరియు 'P' ల మధ్య (B) 'C' కి ఆవల

(C) 'F' మరియు 'C' ల మధ్య (D) 'C' వద్ద

**16.** (i) ధనాత్మక విలువ (ii) ఋణాత్మక విలువ (iii) +1 కన్న తక్కువ (iii) -1 కన్న ఎక్కువ

కుంభాకార దర్పణం యొక్క ఆవర్ధనం ………………..

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయుము: [ ]

(A) (i) మరియు (iii) (B) (i) మరియు (iv)

(C) (ii) మరియు (iii) (D) (ii) మరియు (iv)

**17.** ఒక కాంతి కిరణం గాలిలో నుండి ఒక యానకం లోకి ప్రవేశించేటపుడు, సందిగ్ధ కోణం విలువ $30^{o}$ గా నమోదుకాబడినది. అయితే యానకం యొక్క వక్రీభవన గుణకం విలువ ఎంత ?. [ ]

(A) 2 (B) $\sqrt{2}$ (C) $\frac{1}{2}$ (D) $\frac{2}{\sqrt{3}}$

**18.** కటక సూత్రం [ ]

(A) $\frac{1}{f} = (n-1)\left(\frac{1}{R_1} - \frac{1}{R_2}\right)$ (B) $\frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$

(C) $\frac{1}{f} = (n-1)\left(\frac{1}{R_1} + \frac{1}{R_2}\right)$ (D) $\frac{1}{f} = \frac{1}{v} - \frac{1}{u}$

**19.** బ్యాటరీ నందు ఎలక్ట్రాన్ ను ధన ధృవం నుండి ఋణ ధృవానికి కదిలించడానికి రసాయన బలం చేసే పనిని ……………………… అంటారు. [ ]

(A) విద్యుచ్ఛాలక బలం (B) పొటెన్షియల్ (C) పొటెన్షియల్ భేదం (D) విద్యుత్ ప్రవాహం

IGNITE PHYSICS * THINK BETTER
ignitephysics.weebly.com

**20.** క్రింది వాటిని జతపరచండి:

| Set-I | Set-II (క్షయము చెందిన తరువాత ఏర్పడే రంగు) |
|---|---|
| (i) ఇనుము | (a) గోధుమ |
| (ii) వెండి | (b) నలుపు |
| (iii) రాగి | (c) ఆకుపచ్చ |

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయుము: [ ]

(A) (i)-a, (ii)-b, (iii)-c (B) (i)-a, (ii)-c, (iii)-b

(C) (i)-c, (ii)-b, (iii)-a (D) (i)-b, (ii)-c, (iii)-a

**21.** రసాయన స్థానభ్రంశ చర్యను గుర్తించుము. [ ]

(A) $H_2 + Cl_2 \rightarrow 2HCl$ (B) $2NH_4NO_3 \rightarrow 2N_2 + O_2 + 4H_2O$

(C) $2Al + 3CuCl_2 \rightarrow 2AlCl_3 + 3Cu$ (D) $Pb(NO_3)_2 + 2KI \rightarrow PbI_2 (\ ) + 2KNO_3$

**22.** పదార్థాలు (i) ఆమ్లం (ii) క్షారం (iii) లవణం

పై వాటిలో విద్యుద్వాహకము ఏది ?

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయుము: [ ]

(A) (i) మరియు (ii) (B) (i) మాత్రమే

(C) (i) , (ii) మరియు (iii) (D) (ii) మాత్రమే

**23.** నైట్రోజన్ అణువు నందు ఉండే సిగ్మా ($\sigma$) బంధాలు మరియు పై ($\pi$) బంధాల సంఖ్య [ ]

(A) $1\sigma$ మరియు $1\pi$ (B) $1\sigma$ మరియు $2\pi$

(C) $2\sigma$ మరియు $1\pi$ (D) $1\sigma$ మరియు $3\pi$

**24.** ధాతువును గాలి తగలకుండా వేడి చేయడం [ ]

(A) దహనం (B) మండడం

(C) భస్మీకరణం (D) భర్జనం

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

25. ఆల్డిహైడ్ ను సూచించే ప్రమేయ సమూహం [ ]

(A) -COOH (B) -OH

(C) $-NH_2$ (D) -CHO

26. ఒక కొలనులో చేప ఉంది. వేటగాడు ఆ చేపను ఖచ్చితంగా కాల్చాలి. అపుడు ...................... [ ]

(A) అతను చేప ప్రతిబింబాన్ని కాల్చాలి

(B) అతను చేప ప్రతిబింబానికి దిగువన కాల్చాలి

(C) అతను చేప ప్రతిబింబానికి ఎగువన కాల్చాలి

(D) అతను చేప ప్రతిబింబాన్ని గానీ లేదా ప్రతిబింబానికి ఎగువన గానీ కాల్చాలి

27. P : 'X' మూలక పరమాణు సంఖ్య18. ఇది p-బ్లాక్ కు చెందును.

Q : 'Y' మూలక పరమాణు సంఖ్య19. ఇది s-బ్లాక్ కు చెందును.

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయుము: [ ]

(A) P - సత్యం, Q - సత్యం (B) P - సత్యం, Q - అసత్యం

(C) P - అసత్యం, Q - సత్యం (D) P - అసత్యం, Q - అసత్యం

28. ఆయర్స్టెడ్ ప్రయోగాన్ని నిర్వహించుటకు కావలసిన కనీస పరికరాలు [ ]

(A) బ్యాటరీ, కంపాస్, దండయస్కాంతం, స్విచ్, రాగి తీగ

(B) కంపాస్, బల్బు, బ్యాటరీ, అమ్మీటర్, రాగి తీగ

(C) బ్యాటరీ, అమ్మీటర్, వోల్ట్ మీటర్, నిరోధకం, స్విచ్, రాగి తీగ

(D) బ్యాటరీ, రాగి తీగ, కంపాస్

29. క్రింది వానిని జతపరచండి:

| Set-I | Set-II (వేడి చేసినపుడు ఉద్గారించే కాంతి రంగులు) |
|---|---|
| (i) క్యూప్రిక్ క్లోరైడ్ | (a) పసుపు |
| (ii) స్ట్రాన్షియం క్లోరైడ్ | (b) ఆకుపచ్చ |
| (iii) సోడియం ఆవిరులు | (c) ఎరుపు |

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయుము: [ ]

(A) (i)-a, (ii)-b, (iii)-c (B) (i)-a, (ii)-c, (iii)-b

(C) (i)-c, (ii)-b, (iii)-a (D) (i)-b, (ii)-c, (iii)-a

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

30. ఈ దిగువ పట్టికను పరిశీలించండి.

| పదార్థం | నిరోధకత (in Ω-m) | పదార్థం | నిరోధకత (in Ω-m) | పదార్థం | నిరోధకత (in Ω-m) |
|---|---|---|---|---|---|
| అల్యూమినియం | $2.82 \times 10^{-8}$ | టంగ్స్టన్ | $5.60 \times 10^{-8}$ | నికెల్ | $6.99 \times 10^{-8}$ |

విద్యుత్ వాహకత ఆధారంగా అధమ వాహక పదార్థాన్ని గుర్తించుము. [ ]

(A) అల్యూమినియం (B) టంగ్స్టన్ (C) నికెల్ (D) పైవేవీ కాదు

31. 50 గ్రాముల పసుపు పచ్చ రంగులో ఉన్న పదార్థాన్ని ఒక వాచ్ గ్లాసులో తీసుకుని ఎండలో ఉంచబడినది. కొద్ది సేపటి తర్వాత అది బూడిద/నలుపు రంగులో గల పదార్థంగా మారింది. తీసుకోబడిన పసుపు పచ్చ రంగు పదార్థం సిల్వర్ బ్రోమైడ్. అయితే ఏర్పడిన ఉత్పన్నం ఏమిటి? [ ]

(A) సిల్వర్ ఆక్సైడ్ (B) సిల్వర్ కార్బోనేట్ (C) సిల్వర్ (D) బ్రోమిన్

32. సాధారణంగా వయసుతో పాటుగా కంటి సర్దుబాటు సామర్థ్యం తగ్గిపోతుంది.

ఇటువంటి దృష్టిదోషాన్ని .......................... అంటారు. [ ]

(A) దీర్ఘదృష్టి (B) చత్వారం (C) హ్రస్వదృష్టి (D) వర్ణ అంధత్వం

33. విద్యార్థులకు బొమ్మలు గీయడంలో నేను చాలా బాగా ఉపయోగపడతాను. నేను కార్బన్ యొక్క రూపాంతరాన్ని. కొందరు నన్ను కందెన లాగా ఉపయోపగిస్తారు. నేను ఎవరిని ? [ ]

(A) నేలబొగ్గు (B) కర్ర బొగ్గు

(C) గ్రానైట్ (D) గ్రాఫైట్

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com